దేశభక్తి అంశాలు.. కథా వస్తువుగా సినిమాలు

గ్రూప్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే

స్వాతంత్ర్యోద్యమ వేళ తెలుగువారిపై గాంధీ ప్రభావం

- గాంధీజీ తొలి రచన 'హింద్ స్వరాజ్'ను గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1920లో తెలుగులోకి అనువదించారు. గాంధీ ప్రవేశించే నాటికి తెలుగు ప్రాంతాల తొలి చైతన్య ధోరణి ఇది. దక్షిణాఫ్రికా నుంచి భారతదేశం రాకముందే ఆయన జైత్రయాత్రల గురించి 1908లోనే తెలుగులో రచనలు మొదలయ్యాయి.
- బ్రిటిష్ పాలన సమయంలో జరిగిన తొలి స్వాతంత్ర్య పోరాటం, అలాగే తొలి మూడు విశ్వవిద్యాలయాల స్థాపన తర్వాత పుష్కర కాలానికి మహాత్మా గాంధీ జన్మించారు. గాంధీజీ జీవిత నేపథ్యాన్ని బాల్యాన్ని పరిశీలిస్తే అది చాలా సాదా సీదాగా ఉందని బోధపడుతుంది.
- బారిస్టర్ చదువు కోసం ఆయన ఇంగ్లండ్ వెళ్లి వచ్చినా మనదేశంలో సరైన ఉద్యోగం లభించక కొందరు ముస్లిం మిత్రుల సాయంతో జీవనోపాధి కోసం 1893, ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా వెళ్లారు. అక్కడ తెల్లవారు ప్రయాణించే మొదటి తరగతి బోగీలో టికెట్‌తో ప్రయాణం చేస్తున్న గాంధీని బ్రిటిష్ రైల్వే పోలీసులు జూన్ 7న రైలు నుంచి కిందకి తోసేశారు. ఆ బోగీలో ప్రవేశించే ముందుగానే ఆ రైల్వే నియమనిబంధనలను అధ్యయనం చేసి ఎక్కారు. ఇది కాకతాళీయంగా జరిగిన సంఘటనే అయినా ఆ ప్రతిఘటన వెనుక ప్రణాళిక, శోధన ఉంది. ఈ రెండే గాంధీజీ రాజకీయ వ్యూహాలకు ఆయువు పట్టుగా సాగాయి. అందుకే ఆయన ప్రపంచ స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందారు.
- ఈ ప్రస్థానంలో తొలి అడుగుగా 1894, ఆగస్టు 22న దక్షిణాఫ్రికాలో ఏర్పరచిన నాటల్ ఇండియన్ కాంగ్రెస్ సంస్థను సత్యాగ్రహ భావనతో నడిపించడం అనేది ఆయన గమనానికి తొలి పరిశోధనాశాల.
- బొంబాయి-మద్రాసు రైల్వే లైను 1871లో, కలకత్తా-మద్రాసు లైను 1899లో ఏర్పడ్డాయి. ఈ రెండు రైల్వే లైన్లు తెలుగు ప్రాంతం గుండా సుదీర్ఘ ప్రయాణం చేస్తాయి.
- బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే, అరవింద్ ఘోష్, బిపిన్ చంద్రపాల్ వంటి వారి పోరాట సందేశాలు తెలుగు నాట సులువుగా విస్తరించాయి.
- 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పడిన సందర్భంలో తెలుగు ప్రతినిధి గుత్తి కేశవ పిళ్లై హాజరుకావడం గమనార్హం.
- నిజాం నవాబు తొలుత కోస్తా తెలుగు ప్రాంతాన్ని తర్వాత 1800లో మరాఠాలు దాడి చేసినప్పుడు సాయం చేసే రీతిలో బ్రిటిష్ వారితో సైన్య సహకార సంధి ఏర్పరచుకొని, ప్రతిఫలంగా బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు ప్రాంతాలను ధారాదత్తం చేశారు.
- ఫలితంగా నిజాం నవాబు చేతిలో ఉన్న తెలంగాణ ప్రాంతం, మిగతా తెలుగు ప్రాంతం వేర్వేరు సంస్కృతుల నిలయాలుగా పరిణమించాయి.
- కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, చిలకమర్తి లక్ష్మీనరసింహం వంటి ఆధునిక వైతాళికుల ప్రభావం విస్తరించి గాంధీజీ నేతృత్వంలో జరగబోయే స్వాతంత్ర్య సమరానికి తెలుగు నేల సిద్ధమైంది.
- స్వాతంత్ర్య సమరయోధులుగా, దాతగా, పారిశ్రామికవేత్తగా తర్వాతి కాలంలో పేరుగాంచిన కాశీనాధుని నాగేశ్వరరావు 1908లో బొంబాయి నుంచి ఆంధ్ర పత్రిక సంస్థను వార పత్రికతో ప్రారంభించారు. 1914లో ఈ సంస్థ బొంబాయి నుంచి మద్రాసుకు తరలి రావడమే కాకుండా స్వాతంత్ర్యోద్యమానికి బాసటగా నిలిచిన గొప్ప తెలుగు దినపత్రిక ఆంధ్రపత్రికను అదనంగా ప్రారంభించింది.
- శాంతియుతంగా పోరాడే వినూత్న పద్ధతి సత్యాగ్రహ బాటను గాంధీజీ దక్షిణాఫ్రికాలో 1906, సెప్టెంబర్ 11న ప్రతిపాదించి, అక్కడి తెల్లవారితో సంఘర్షించి, ఆ నేలన స్థిరపడిన భారతీయులకు 1914, జూలైలో విజయాన్ని సాధించారు.
- తన రాజకీయ గురువు గోపాలకృష్ణ గోఖలేను ఇంగ్లండ్‌లో కలిసి 1915, జనవరిలో భారత్‌కు తిరిగి వచ్చిన ఐదు నెలలకే గాంధీజీ తెలుగునాట నెల్లూరును సందర్శించారు. 1915 నుంచి పలుమార్లు అంటే 1919, 1920, 1921, 1925, 1927, 1929, 1934, 1937, 1946లో తెలుగు ప్రాంతాల ప్రజలను గాంధీజీ కలిశారు.

స్వాతంత్ర్యోద్యమంలో సినిమా ప్రభావం

- దేశ ప్రజలకు కథలు ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా వివరించి చెప్పడానికి అనేక కళా రూపాలున్నాయి. సినిమా అనేక మందికి వినోదాత్మకంగా, బోధనాత్మకంగా, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, చాలా విషయాలపై అవగాహన కల్పించే సాధనంగా ఉపయోగపడుతుంది.
- భారతీయ సినిమా గత నూరేళ్లుగా ప్రజలకు వినోదాన్ని అందిస్తూ వారి మన్ననలు పొందుతుంది. దేశ స్వాతంత్ర్యోద్యమంలో సినిమా కీలక పాత్ర పోషించింది. ప్రజల మనోభావాలను ప్రభావితం చేయడంలో, దేశభక్తి భావనలను రేకెత్తించి, వలస పాలకులను ఎదిరించి నిలబడటంలో తోడ్పడింది.
- దేశ స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైన తొలినాళ్లలో ప్రజలు బ్రిటిష్ పాలకుల దమనకాండకు వ్యతిరేకంగా వీరోచితంగా ఎదురొడ్డి నిలబడేలా దేశభక్తి ప్రేరేపించే అంశాలను కథా వస్తువుగా సినిమాలు తయారు చేసేవారు. భారతీయ సినిమాకు ఆద్యుడైన దాదాసాహెబ్ ఫాల్కే రూపొందించిన 'రాజా హరిశ్చంద్ర' (1913), కంజీభాయ్ రాథోడ్ నిర్మించిన 'భక్త విధుర్' (1921), హెచ్.ఎం.రెడ్డి తయారు చేసిన 'భక్త ప్రహ్లాద (1931) సినిమాలు ప్రజల్లో జాతీయ భావనలను ప్రేరేపించి, మనో స్థైర్యాన్ని నింపాయి.
- అలనాటి సినీ నటులు, సినీ ప్రముఖులు ఉత్సాహంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడంతో రాజకీయ వేదికగా సినిమా తోడ్పడింది.
- స్వాతంత్ర్య సమరయోధుల మనో భావాలను ప్రజలకు తెలియజెప్పడంలో 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఆందోళనల్లో ప్రజలు చురుకుగా పాల్గొనే విధంగా చైతన్యాన్ని రగిలించడంలో సినిమా సాయపడింది.
- పండిట్ రవిశంకర్, సలీల్ చౌదరి తదితర సంగీత దర్శకులు దేశభక్తి భావనలను రేకెత్తించే విధంగా రూపొందించిన సినీ గేయాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.
- స్వాతంత్ర్యోద్యమంలో సినిమా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ముంబయిలో తొలి సారి సినిమా రంగం పునాదులు పడటం వల్ల మహారాష్ట్రలో స్వాతంత్ర్యోద్యమం ఊపిరి పోసుకుంది. ప్రజల్లో దేశభక్తి భావనలను ప్రేరేపించడంలో మరాఠీ సినిమా ఎంతో కృషి చేసింది. మరాఠీ సినీ దర్శకులు విష్ణుపంత్ దామ్లె, వి.శాంతారామ్, భళ్జీ పెండార్కర్ తదితరులు సినిమాల ద్వారా సామాన్య ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట పటిమను రగిల్చారు.
- సంత్ తుకారాం (1936), దునియాన మానే (1937) వంటి సినిమాలు మహారాష్ట్ర ప్రజల సాంస్కృతిక ఔన్నత్యాన్ని, సామాజిక న్యాయం, స్వాతంత్ర్యం గురించి ప్రజలను చైతన్యపరిచాయి.
- శివాజీ మహారాజ్, రాణీ లక్ష్మీబాయి తదితర చారిత్రక వ్యక్తుల జీవిత చరిత్రల ఆధారంగా తీసిన సినిమాలను చూసి ప్రజలు ప్రేరణ పొందారు. మహారాష్ట్రలో 'మహాత్మా పులే'(1954), గజానన్(1937) తదితర స్థానిక సామాజిక నాయకుల ఆదర్శ జీవితాలు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేలా ప్రోత్సహించాయి.
- సామాజిక పరివర్తన, రాజకీయ అవగాహన కలిగించే ఆయుధాలుగా సినిమాలు తోడ్పడ్డాయి. 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు భారతీయ సినిమాలు స్ఫూర్తిగా నిలిచి విజయవంతమయ్యాయి.

రాణి అబ్బక్క

- అపారమైన గౌరవం, అధికారం సాధించిన రాణి అబ్బక్క గురించి 17వ శతాబ్దికి చెందిన ఇటలీ పర్యాటకుడు పీట్రోడెల్లా వలే రచనల్లో సవివర ప్రస్తావన ఉంది. నీటి పారుదల వసతులు, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన పాలకురాలిగా ఆమె ప్రదర్శించిన దక్షత అసాధారణం. అందరినీ సమానంగా చూసేది. కుల, మతాలకతీతంగా నడుచుకుంటూ సమ్మిళిత పరిపాలన అందించారామె.
- అబ్బక్క తన సిద్ధాంతాలకు కట్టుబడి పోర్చుగీసు వారిపై వెన్ను చూపని పోరాటం సాగించింది. ఆమె ప్రతిఘటన ఒక్క పోర్చుగీసు వారికే పరిమితం కాలేదు. కెలాడి వెంకప్ప నాయకర్ వంటి వారి నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు.
- దేశ చరిత్ర అంతా విదేశీయుల దాడులు, దోపిడీలమయం అంటే అతిశయోక్తి కాదు. నాగరికత ప్రారంభ రోజుల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇలా భరత భూమి అస్తిత్వాన్ని సవాలు చేస్తూనే ఉన్నాయి.
- 15వ శతాబ్ది చివరలో యూరోపియన్ శక్తుల దాడితో భారతదేశ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సమైక్యత విచ్ఛిన్నమై దేశాన్ని సంఘర్షణ కేంద్రంగా మార్చింది. వాణిజ్యానికి ముఖ ద్వారంగా నిలిచిన కర్ణాటక కోస్తాలోని తుళునాడు ఈ దాడులకు గురైంది. పోర్చుగీసువారు ఈ ప్రాంతానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టడంతో తుళునాడులో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సంఘర్షణలకు బీజం పడింది.
- కర్ణాటకలోని ప్రాచీన రాజవంశాల్లో ఒకటైన అలుపా రాజవంశం క్రీస్తు శకం 2వ శతాబ్ది నుంచి 14వ శతాబ్ది మధ్య కాలంలో సుమారు వెయ్యి సంవత్సరాల పాటు తుళునాడును పాలించింది.
- 14వ శతాబ్ది ద్వితీయార్ధంలో తుళునాడు విజయనగర సామ్రాజ్యం పాలనలోకి వచ్చి 16వ శతాబ్ది ద్వితీయార్ధం వరకు వారి పాలనలోనే కొనసాగింది. ఇదే కాలంలో బంగాడికి చెందిన బంఘూలు, వేనూరుకు చెందిన అజిలాలు, కర్కాలాకు చెందిన బైరారాసలు, ముల్కీకి చెందిన సవంతాలు వంటి 14 మైనర్ రాజవంశాలు అస్తిత్వంలోకి వచ్చాయి.
- మాతృస్వామ్యాన్ని అనుసరించిన తుళునాడుకు చెందిన అనేక రాజ కుటుంబాల వలే చౌతా కుటుంబానికి చెందిన ఒక వర్గం ఉల్లాలాను పరిపాలించింది. 13వ శతాబ్ది మధ్య కాలం నుంచి 18వ శతాబ్ది మధ్య కాలం వరకు ఈ వర్గానికి చెందిన ఐదుగురు అబ్బక్క రాణుల ప్రస్తావన ఉంది. దీన్ని బట్టి అబ్బక్క అనేది ఎవరైనా పాలకురాలి తొలి పేరు అని కాకుండా కుటుంబం పేరు లేదా వంశం పేరుగా భావించవచ్చు.
- రాణి జైన మతం పాటించినా అన్ని మతాలకు చెందిన ప్రజలు సైన్యంలో ఉండేవారు. 16వ శతాబ్ది మధ్య కాలం నుంచి 17వ శతాబ్ది ప్రారంభ కాలం మధ్యన ఉల్లాలాను పరిపాలించిన ఇద్దరు రాణులకు సంబంధించి సమాచారం పోర్చుగీసు, ఇటాలియన్ రికార్డుల్లో ఉంది. వారిద్దరినీ తల్లి, కుమార్తెలుగా స్పష్టంగా గుర్తించారు. వారిలో పెద్ద అబ్బక్క 1554 నుంచి 1588 మధ్య కాలంలో పరిపాలించింది. ఆమె పోర్చుగీసు వారి రాజకీయ, వాణిజ్య ధోరణులను తీవ్రంగా వ్యతిరేకించింది.
- రాజకీయ, వ్యాపార లావాదేవీల విషయంలో పెద్ద అబ్బక్కకు, పోర్చుగీసు వారికి మధ్య తరచూ సంఘర్షణలు జరుగుతుండేవి. 1556, 1558, 1567 సంవత్సరాల్లో పోర్చుగీసు వారితో మూడు ప్రధాన యుద్ధాలు చేసింది. 1567 యుద్ధంలో అబ్బక్క అసాధారణ సాహసం ప్రదర్శించినప్పటికీ పోర్చుగీసు వారు ఆమెను పరాజితురాలిని చేశారు. అయినప్పటికీ పోర్చుగీసు రచయితలైన ఫ్రాన్సిస్కో డి సౌజా, కూటోడీగో ఆమె ధైర్య సాహసాలను ప్రశంసించారు. ఆమె కాలికట్‌కు చెందిన జామెరిన్‌తో మైత్రి చేసుకొని పోర్చుగీసు వారు తమ ఆకాంక్షలు పూర్తి స్థాయిలో నెరవేర్చుకునేందుకు వీలు లేకుండా అడ్డు పడింది.
- 1594 నుంచి 1640 సంవత్సరాల మధ్య కాలంలో చిన్న అబ్బక్క పరిపాలన సాగింది. ఈమె పాలన కోస్తా ప్రాంతంలో స్వర్ణయుగంగా నిలిచింది. తన తల్లి ఓటమికి ప్రతీకారంగా పోర్చుగీసువారితో పోరాటం కొనసాగించింది. కేవలం దేశీయ ఆయుధ సంపత్తితోనే దాడికి దిగిన అబ్బక్కపై పోరాటంలో అత్యాధునిక ఆయుధ సంపత్తి ఉన్నప్పటికీ పోర్చుగీసు వారు పరాజయం కావడం వారికి పెద్ద దెబ్బ. గెరిల్లా యుద్ధ నైపుణ్యమే ఆమెకి విజయాన్ని కట్టబెట్టింది.

యోజన సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

ఎగ్జిమ్ బ్యాంక్‌లో...

ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ (బ్యాంకింగ్ ఆపరేషన్స్)
- **అర్హతలు,** ఎంపిక తదిరతాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 7
- **వెబ్‌సైట్:** https://www.eximbankindia.in

మజగావ్ డాక్‌లో...

మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 176
- **పోస్టులు:** స్కిల్డ్-1 ఏసీ రిఫ్రిజిరేషన్ మెకానిక్, డ్రైవర్, హిందీ ట్రాన్స్‌లేటర్, ఫైర్ ఫైటర్స్, యుటిలిటీ హ్యాండ్, మాస్టర్ ఫస్ట్ క్లాస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 31
- **వెబ్‌సైట్:** https://mazagondock.in

ఇస్రో-హెచ్‌ఎస్‌ఎఫ్‌సీలో...

ఇస్రో-హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్ సెంటర్ (హెచ్‌ఎస్‌ఎఫ్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 99
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్, సైంటిస్ట్/ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, అసిస్టెంట్ (రాజభాష)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 9
- **వెబ్‌సైట్:** https://www.isro.gov.in

ఎన్ఐఈలో..

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఎపిడెమియోలజీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** కన్సల్టెంట్
- **విభాగాలు:** సైంటిఫిక్ (మెడికల్/నాన్ మెడికల్), టెక్నికల్ (మెడికల్/నాన్ మెడికల్ స్టాటిస్టికల్)
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతపాటు పని అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://www.nie.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కేంద్ర చట్టం- రాష్ట్ర చట్టం పరస్పర విరుద్ధమైతే?

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

సెప్టెంబర్ 13 తరువాయి...

500. 101వ రాజ్యాంగ సవరణ ద్వారా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కి సంబంధించి ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ అధికరణ?
1. 246(ఎ) 2. 289(ఎ)
3. 298(ఎ) 4. 243(ఎ)

501. భారతదేశంలో విద్య ఏ జాబితాలో ఉంది?
1. రాష్ట్ర జాబితా 2. కేంద్ర జాబితా
3. ఉమ్మడి జాబితా
4. అవశిష్ట జాబితా

502. భారత రాజ్యాంగ ఏడో షెడ్యూల్ కలిగి ఉన్న మూడు శాసన సంబంధ జాబితాలు- కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలు వివరించేవి?
1. పన్ను విధింపు అధికారాలు
2. ప్రభుత్వ విధులు
3. కేంద్ర- రాష్ట్ర సంబంధాలు
4. పరిపాలనా అంశాలు

503. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 248 ప్రకారం అవశేషాధికారాలు దేనికి ఇవ్వబడ్డాయి?
1. పార్లమెంట్ 2. రాష్ట్రాలు
3. కేంద్రం, రాష్ట్రం సమష్టిగా
4. రాష్ట్రపతి

504. కేంద్ర- రాష్ట్రాల మధ్య పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఏ శాతంలో పంపకం చేయాలనే సిఫారసు ఎవరు చేస్తారు?
1. ఆర్థిక కమిషన్ 2. నీతి ఆయోగ్
3. అంతరాష్ట్ర మండలి
4. జాతీయ అభివృద్ధి మండలి

505. నల్లమందు సాగు ఏ జాబితాలో ఉంది?
1. కేంద్ర జాబితా 2. రాష్ట్ర జాబితా
3. ఉమ్మడి జాబితా 4. అవశేష అంశం

506. రాష్ట్ర జాబితాలో అంశాలకు సంబంధించి పార్లమెంట్‌కు చట్టం చేసే అధికారం కల్పించే అధికరణ?
1. ఆర్టికల్ 249 2. ఆర్టికల్ 248
3. ఆర్టికల్ 247 4. ఆర్టికల్ 42

507. ఏడో షెడ్యూల్ ఉమ్మడి జాబితాలోని అంశాలు?
1. 66 అంశాలు 2. 97 అంశాలు
3. 75 అంశాలు 4. 47 అంశాలు

508. కేంద్ర, రాష్ట్ర సంబంధాల పునర్విచారణకు సంబంధించి సర్కారియా కమిషన్ నియమించిన సంవత్సరం?
1. 1983 2. 1987
3. 1990 4.1993

509. కేంద్ర రాష్ట్ర సంబంధాల కోసం ఇందిరా గాంధీ వేసిన కమిషన్?
1. మెహతా కమిషన్
2. సర్కారియా కమిషన్
3. మల్హోత్రా కమిషన్
4. నరసింహన్ కమిషన్

510. యూనియన్ లిస్టు, స్టేట్ లిస్టులోకి చొరబడితే ఉపయోగించే సిద్ధాంతం?
1. పిత్, సబ్‌స్టెన్స్
2. గ్రహణ సిద్ధాంతం
3. ఎమినెంటు డొమైన్
4. లెక్స్ ఆర్బిస్

511. న్యాయ పరిపాలన ఉన్న లిస్టు?
1. ఉమ్మడి జాబితా 2. రాష్ట్ర జాబితా
3. కేంద్ర జాబితా
4. రాజ్యాంగంలో లేదు

512. విద్య ఎవరి అంశం?
1. కేంద్ర జాబితా 2. రాష్ట్ర జాబితా
3. ఉమ్మడి జాబితా
4. 3 లిస్టుల్లో లేదు

513. అత్యవసర పరిస్థితి అమలు కాలంలో 250 అధికరణ ప్రకారం?
1. పార్లమెంట్‌లో చట్టాలు చేయరాదు
2. పార్లమెంట్‌లో యూనియన్ లిస్టుకు సంబంధించి చట్టాలు చేయడం
3. పార్లమెంట్‌లో యూనియన్ లిస్టు, స్టేట్ లిస్ట్‌కు సంబంధించి చట్టాలు ఎమర్జెన్సీ అమలు 6 నెలల తరువాత చెల్లించకపోవడం
4. యూనియన్ లిస్టు, స్టేట్ లిస్టుకు సంబంధించి చేసే చట్టాలు నిరంతరం కొనసాగుతాయి

514. కేంద్ర చట్టం- రాష్ట్ర చట్టం పరస్పర విరుద్ధమైతే?
1. కేంద్ర చట్టం చెల్లుతుంది
2. రాష్ట్ర చట్టం చెల్లుతుంది
3. రెండు చట్టాలు చెల్లవు
4. రాష్ట్రం చేసే చట్టం ఉమ్మడి జాబితాలో ఉంటే రాష్ట్రపతి అనుమతితో చెల్లుతుంది

515. భారత రాజ్యాంగం నిర్మాణ కాలంలో ఉమ్మడి జాబితా భావనను ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
1. కెనడా రాజ్యాంగం
2. ఆస్ట్రేలియా రాజ్యాంగం
3. ఐర్లాండ్ రాజ్యాంగం
4. జర్మనీ రాజ్యాంగం

516. భారత రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలోని అంశం?
1. జనాభా నియంత్రణ & కుటుంబ నియంత్రణ
2. ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్యం
3. కేపిటేషన్ పన్నులు
4. గుప్తనిధి

517. కేంద్ర రాష్ట్ర సంబంధాలను ప్రత్యేకంగా మున్సిపల్ సంబంధాలను కింది వాటిలో దేని దృష్ట్యా పేర్కొన్నారు?
1. రాష్ట్ర శాసన అంశాలపై కేంద్ర నియంత్రణ
2. రాష్ట్ర ఆర్థిక విషయాలపై కేంద్ర నియంత్రణ
3. రాష్ట్ర పాలన విషయాలపై కేంద్ర నియంత్రణ
4. ప్రణాళిక విధానంపై కేంద్ర నియంత్రణ

518. ఏ పన్నులు కేంద్రం ద్వారా విధించి, సేకరించి రాష్ట్రాలకు సమకూరుస్తారు?
1. స్టాంపు రుసుము
2. ప్రయాణికుల, సరుకుల పన్ను
3. ఎస్టేట్ రుసుము 4. పత్రికల పన్ను

519. కార్పొరేషన్ పన్ను?
1. రాష్ట్రాల ద్వారా విధించబడి, రాష్ట్రాలకు చేకూర్చబడుతుంది
2. కేంద్రం ద్వారా విధించబడి, రాష్ట్రాల ద్వారా సేకరించబడి రాష్ట్రాలకే సమకూర్చబడుతుంది
3. కేంద్రం ద్వారా విధించబడి కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ అవుతుంది
4. కేంద్రం ద్వారా విధించబడి పత్యేకంగా దానికే సమకూర్చుకుంటుంది

520. వ్యవసాయ ఆధార ఆదాయ పన్ను రాష్ట్రాలకు కట్టబెట్టినది ఎవరు?
1. ఆర్థిక సంఘం
2. జాతీయ అభివృద్ధి మండలి
3. అంతరాష్ట్ర మండలి
4. భారత రాజ్యాంగం

521. ఆదాయ పన్నులు విధించడం, సేకరించడం & పంపిణీకి సంబంధించి సరైనది?
1. కేంద్రం ఆదాయ పన్నును విధించి, సేకరించి & తనకు రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది
2. కేంద్రం ఆదాయ పన్నును విధించి, సేకరించి , వచ్చిన రాబడిని తనకు తానే సమకూర్చుకుంటుంది
3. కేంద్రం పన్నులను విధించి & సేకరించి కాని వచ్చిన రాబడిని రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది
4. ఆదాయ పన్ను మీద విధించిన సర్‌చార్జీలను మాత్రమే కేంద్రం, రాష్ట్రాలతో పంచుకుంటుంది.

522. ఏ అధికారులు భారత సంచిత నిధి నుంచి నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేసే ప్రక్రియ ఏ నియమం ద్వారా జరగాలని సిఫారసు చేసేది ఎవరు?
1. ఆర్థిక సంఘం
2. అంతరాష్ట్ర మండలి
3. కేంద్ర ఆర్థిక శాఖ యంత్రాలయం
4. ప్రజా పద్దుల సంఘం

523. కేంద్ర జాబితాలోని ఏ అంశానికి సంబంధించి దానికి సుప్రీంకోర్టు అధికార పరిధిని విస్తరింపజేసే శాసన అధికారం ఎవరికి ఉంది?
1. రాష్ట్రపతి
2. భారత ప్రధాన న్యాయమూర్తి
3. పార్లమెంట్
4 కంపెనీ వ్యవహారాల, న్యాయ, చట్ట మంత్రిత్వ శాఖ

524. కింది వాక్యాలను గమనించండి.
భారతదేశంలో, ఆర్థిక లావాదేవీలపై స్టాంపు డ్యూటీలను..
ఎ. రాష్ట్ర ప్రభుత్వాలు విధించి సేకరిస్తాయి
బి. కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటుంది
వీటిలో సరైనవి ఏవి?
1. ఎ 2. బి 3. ఎ, బి
4. ఎ, బి కాదు

525. భారత రాజ్యాంగ నిర్దేశం ప్రకారం కింది జతల్లో సరికానిది?
1. అడవులు : ఉమ్మడి జాబితా
2. స్టాక్ ఎక్స్ఛేంజీలు : ఉమ్మడి జాబితా
3. పోస్టాఫీస్ : ఉమ్మడి జాబితా సేవింగ్స్ బ్యాంకు
4. ప్రజారోగ్యం : రాష్ట్ర జాబితా

526. ప్రతి రాష్ట్రం తన కార్య నిర్వహణాధికారాన్ని యూనియన్ కార్యనిర్వహణాధికారానికి ఆటంకం లేదా భంగం కలగకుండా నిర్వహించాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకరణల్లో ఏది?
1. 257వ ప్రకరణ
2. 258వ ప్రకరణ
3. 355వ ప్రకరణ
4. 356వ ప్రకరణ

527. ప్రతిపాదన (ఎ) : భారతదేశ గ్రామీణ ప్రజల్లో జీవన ప్రమాణాన్ని పెంచడానికి 1986లో కేంద్ర గ్రామీణ పారిశుద్ధ్య పథకాన్ని ప్రవేశపెట్టారు
హేతువు (ఆర్): భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో గ్రామీణ పారిశుద్ధ్య విషయాన్ని పొందుపరిచారు
పై వాటి దృష్ట్యా సరైనవి?
1. (ఎ), (ఆర్) రెండు విడివిడిగా సరైనవి, (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) రెండు విడివిడిగా సరైనవి, (ఆర్), (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

528. భారత రాజ్యాంగంలో ఏడో షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలో ఏ అంశం ఉంది?
1. గనులు, చమురు క్షేత్రాల్లో కార్మికుల భద్రతా చర్యల నియంత్రణ
2. వ్యవసాయం
3. మత్స్య పరిశ్రమ 4. ప్రజారోగ్యం

529. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. జాతీయ ప్రయోజనార్థం రాష్ట్ర జాబితాపై శాసనం చేసే అధికారం పార్లమెంట్‌కు ఉందని ప్రకటించే అధికారం రాజ్యసభకు మాత్రమే ఉంది
బి. అత్యవసర పరిస్థితి ప్రకటనను ఆమోదించే తీర్మానాలను లోక్‌సభ మాత్రమే ఆమోదిస్తుంది
కింది వాటిలో సరైనవి(ది)?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

530. ఏ వివరణ సరైనది?
1. కేంద్ర ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను
2. కేంద్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను
3. రాష్ట్ర ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను
4. రాష్ట్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను

531. ఏ సంస్కరణల కోసం వీరప్పమొయిలీ అధ్యక్షతన భారత ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది?
1. పోలీస్ సంస్కరణలు
2. పన్ను సంస్కరణలు
3. సాంకేతిక విద్యా సంస్కరణలు
4. పరిపాలనా సంస్కరణలు

532. కింది వివరణలను పరిశీలించండి.
భారతదేశంలో స్టాక్ ఎక్సే ఛ్ంజ్‌ల, స్టాక్ మార్కెట్లపై పన్నులను?
1. కేంద్రం విధిస్తుంది
2. రాష్ట్రాలు వసూలు చేస్తాయి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

533. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం పన్నులు, ఇతర రాబడుల ద్వారా పొందే అన్ని రెవెన్యూలు దేనికి జమవుతాయి?
1. భారత ఆగంతుక నిధి
2. ప్రభుత్వ ఖాతా
3. భారత సంచిత నిధి
4. ధరావత్, బయానా నిధులు

534. విద్యతో సంబంధమున్న భారత రాజ్యాంగ నిబంధనలు?
ఎ. రాజ్య విధాన ఆదేశ సూత్రాలు
బి. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు
సి. అయిదో షెడ్యూల్
డి. ఆరో షెడ్యూల్
ఇ. ఏడో షెడ్యూల్
సరైనది(వి) గుర్తించండి?
1. ఎ, బి 2. బి, డి, ఇ
3. ఎ, బి, ఇ 4. ఎ, బి, సి, డి, ఇ

535. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళికా సంఘంలో ఒక అంగం
బి. భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఆర్థిక, సాంఘిక ప్రణాళిక ఉంది
సి. ఆర్థికాభివృద్ధి సామాజిక న్యాయం కోసం పంచాయతీలకు పనిని అప్పగించాలని భారత రాజ్యాంగం నిర్దేశిస్తుంది
కింది వాటిలో సరైనది(వి)?
1. ఎ 2. బి, సి
3. ఎ, సి 4. ఎ,